# స్పందించారు.. పరిశీలించారు



అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో సోమలింగం

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

కులకచర్ల, మార్చి 3 : చౌడాపూర్ మండల పరిధిలోని విఠలాపూర్‌లో మండల అధికారులు పర్యటించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిపోయిన కోడిగుడ్లను గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇస్తున్నారని ఈ నెల 2న నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఇన్‌చార్జి ఎంపీడీవో సోమలింగం, ఎంపీడీవో సూపరింటెండెంట్ సురేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న గుడ్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. గర్భిణులకు అందిస్తున్న గుడ్లు, ఇతర పౌష్టికాహార సామగ్రి నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. కుళ్లిపోయిన గుడ్లను లబ్ధిదారులకు అందజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువ రోజులు గుడ్లు నిల్వ ఉంచకుండా కేంద్రానికి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. కాంట్రాక్టర్ సరఫరా చేసిన గుడ్లను పరిశీలించిన తర్వాతనే పంపిణీ చేయాలని సూచించారు. మరోసారి ఇలాంటివి పునరావతం కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీలను ఏకతాటి పైకి తీసుకొస్తా..



నూతనంగా ఎన్నికైన మైనార్టీ మండల అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

నవాబుపేట, మార్చి 3 : మండల పరిధిలో ఉన్న మైనార్టీలను ఏకతాటిపైకి తీసుకొస్తానని బీఆర్‌ఎస్ పార్టీ నవాబుపేట మండల నూతన మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఫిర్దోస్ ఖాన్ తెలిపారు. సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయంలో వివిధ గ్రామాల నాయకులు, మైనార్టీలతో కలిసి మండలంలోని పులుమామిడి గ్రామానికి చెందిన ఫిర్దోస్‌ఖాన్‌ను మైనార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు అంతమోళ్ల దయాకర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన ఫిర్దోస్‌ఖాన్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన బీఆర్‌ఎస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో మైనార్టీలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, సీనియర్ నేత మాణిక్‌రెడ్డి, కార్యనిర్వాహక నేత శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బసిరెడ్డి గారి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి అసిరెడ్డి గారి వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పులుమామిడి గ్రామ అధ్యక్షుడు కురువ రాఘవేందర్, తడక్కల శ్రీనివాస్, ఇతర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సా...గుతున్న పనులు

- అసంపూర్తిగా కస్తూర్బా బాలికల విద్యాలయ భవనం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



కరీంపూర్ సమీపంలో నిర్మాణ దశలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం

బంట్వారం/కోట్‌పల్లి, మార్చి 3 : కోట్‌పల్లి మండల కేంద్రంలో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమస్యలు తిష్టవేశాయి. సొంత భవనం లేక ఏండ్లుగా అద్దె భవనంలో కొనసాగింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల పాత భవనంలో కొనసాగుతున్నది. అక్కడ సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని కరీంపూర్ సమీపంలో సొంత భవన నిర్మాణానికి ఐదేండ్ల క్రితం రూ.3.50 కోట్లతో నూతన భవనానికి నిధులు మంజూరు చేసింది. దీంతో పాఠశాల నిర్మాణ పనులు గత మూడేండ్లుగా కొనసాగుతూ..నే ఉన్నాయి. కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాల్సిన గడువు సైతం పూర్తయింది. గతేడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సిన పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

# రైతులకు పంట సాగుపై అవగాహన అవసరం



దోర్నాల్‌లో సామాజిక చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఏరువాక కేంద్ర కో అర్డినేటర్ లక్ష్మణ్ తదితరులు

ధారూరు, మార్చి 3 : రైతులకు పంటల సాగు పద్ధతులపై అవగాహన ఉండాలని ఏరువాక కేంద్రం కో అర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం డాక్టర్ యమున, ఏఈవో సంజీవ్‌రాథోడ్‌తో కలిసి మండల పరిధిలోని దోర్నాల్‌లో పర్యటించారు. పాలెంలోని వ్యవసాయ శాఖ కళాశాల విద్యార్థులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల సంరక్షణపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించిన సాగు విధానాలను పాటిస్తే రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కళాశాల విద్యార్థులు సర్వే నిర్వహించి సామాజిక చిత్రపటాన్ని చిత్రీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనం పరిశీలన



పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో జర్నప్ప

పెద్దేముల్, మార్చి 3 : మండల పరిధిలోని గిర్మాపూర్‌లో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని సోమవారం అధికారులు పరిశీలించారు. గుర్తు తెలియన వ్యక్తులు పల్లె ప్రకృతి వనానికి సమీపంలో నిప్పటించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఎంపీడీఓ జర్నప్ప ఎంపీవో, ఏపీవో తదితరులతో కలిసి పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. మొక్కలకు పాదులు చేసి నీరు అందించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పెద్దేముల్, మార్చి 3 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని బాయిమీది తండాకు చెందిన జైసింగ్ (22) బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య చాందీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్నఅదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, మార్చి 3 : ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వెంటనే సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణికి 133 ఫిర్యాదులు అందజేశారు. వాటిలో ధరణికి సంబంధించి భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఇరిగేషన్, భూసర్వే తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను పరిశీలించి పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్‌డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి



ఎంపిక శిబిరంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

వికారాబాద్, మార్చి 2 : దివ్యాంగులకు ఉచితంగా ఇచ్చే సహాయక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి తెలిపారు. సోమవారం వికారాబాద్‌లోని ధర్మ విద్యాలయం పాఠశాలలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాన సంస్థ (ఏఎల్ఐఎంసీవో) ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా సహాయ పరికరాలను అందజేసేందుకు ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శిబిరానికి వచ్చే దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, బీపీఎల్ రేషన్ కార్డు, యూడీఐడీ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అర్హులకు బ్యాటరీ వీల్‌చైర్స్, ట్రై సైకిళ్లు తదితర సహాయ పరికరాలను అందజేస్తామన్నారు. మొదటి రోజు 108 మంది దివ్యాంగులు సహాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ పరికరాల కోసం కనీసం 40 శాతం వైకల్యం కలిగి ఉండాలన్నారు. ఇంకా రెండు రోజుల పాటు శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జహీరుద్దీన్, రాములు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



కడ్తాల్‌లో రాగి అంబలిని పంపిణీ చేస్తున్న సీఐ శివప్రసాద్

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

కడ్తాల్, మార్చి 3 : ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సీఐ శివప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మహేశ్, పీఆర్వో పాషా, సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

కేశంపేట, మార్చి 3: మండల పరిధిలోని కాకునూరు – లేమామిడి గ్రామాల మధ్య ఉన్న మహాలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.



## దరఖాస్తుల ఆహ్వానం

కులకచర్ల, మార్చి 3 : కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ మాడల్ స్కూ ల్‌లో ప్రవేశానికి ఈ నెల 10వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. 6 నుం చి 10వ తరగతి వరకు చదువుకునే విద్యా ర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూఎస్‌లకు రూ.125, ఓసీలకు రూ. 200 పరీక్ష ఫీజును ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు. http://telanganams.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



మరికల్‌లో ఉపాధి పనులను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కులకచర్ల, మార్చి 3 : చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్‌లో నిర్వహిస్తున్న ఉపా ధిహామీ పనులను సోమవారం మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు వేసవిలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తామన్నారు. గ్రామంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో కూలీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు అందజేస్తున్న బీఆర్‌ఎస్ మండల యువ నాయకుడు వెంకట్

కులకచర్ల, మార్చి 3 : మండల పరిధిలోని ఘనాపూర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన దయ్యాల సత్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల యువ నాయకుడు వెంకట్ సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు తన వంతు సహాయం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల హన్మంతు, గ్రామ పెద్దలు చీపిరి రాములు, బిజ్జారం రాములు, వార్ల బీర య్య, తదితరులు పాల్గొన్నారు.

**గుండాలలో..**

**దోమ :** మండల పరిదిలోని గుండాల గ్రామానికి చెందిన చిన్నమల్లి హన్మయ్య ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు డి జగత్‌రెడ్డి సోమ వారం మృతుడి కుటుంబ సభ్యులను పరమార్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ నాయకులు చిన్నమల్లి అంజిలయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



చౌడాపూర్‌లో గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి సురేశ్‌బాబు తదితరులు

కులకచర్ల, మార్చి 3: చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గ్రంథాలయ భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి సురేశ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లటి అశోక్‌కుమార్ స్థలాన్ని పరిశీలించారు. గ్రంథాలయ శాఖ ద్వారా నిర్మించే భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్లు కార్యదర్శి తెలిపారు. ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రాగానే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, ఎంపీడీవో సూపరింటెండెంట్ సురేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినులను కంటికి రెప్పలా చూసుకోవాలి



విద్యార్థినులతో మాట్లాడుతున్న అధికారులు



స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

నవాబుపేట, మార్చి 3 : విద్యార్థినులను కంటికి రెప్పలా చూసుకోవాలని తహసీల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన ఘటనపై సోమవారం వారు సందర్శించారు. విద్యార్థినులు ఉండే గదులు, పరిసరాలను పరిశీలించారు. అక్కడే ఉన్న ప్రత్యేక అధికారి శ్రీలతను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోసారి ఎలుకల బెడద తదితర చిన్న సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రోహిత్‌ను పిలిపించి విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి వసతి గృహాన్ని సందర్శించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడారు. ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అనంతరం వసతి గృహ పరిసరాలు, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు.

# రోడ్ల దుస్థితిని మార్చండి



ప్రజావాణిలో ఎంపీడీవో అనురాధకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

నవాబుపేట, మార్చి 3 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయని బీఆర్‌ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు అంతమోళ్ల దయాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదన్నారు. రోడ్ల దుస్థితి మార్చని పక్షంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు శాంతి కుమార్, మహేశ్వర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ఆసిరెడ్డి గారి వెంకట్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బసిరెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిర్దోస్ ఖాన్ తదితరులు ఉన్నారు.

**దివ్యాంగుల భవనాన్ని వాడుకలోకి తీసుకురావాలి**

నవాబుపేటలో నిరుపయోగకరంగా ఉన్న దివ్యాంగుల భవనాన్ని వాడుకలోకి తీసుకురావాలని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పోతురాజు సుధీర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సమస్యలపై చర్చించుకోవడానికి ఎలాంటి భవనం లేదని ఉన్న భవనాన్ని వాడుకలోకి తీసుకురావాలని ఎంపీడీవో అనురాధకు తెలియజేశామని తెలిపారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో మోదిన్, ధన్‌రాజు, శంకర్ ఉన్నారు.

# కులకచర్లలో ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

కులకచర్ల, మార్చి 3 : మండల కేంద్రంలో వికారాబాద్ మహావీర్ ఆస్పత్రి వైద్యులతో బిగ్‌టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 306 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్, ఎస్సై అన్వేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని విఠలాపూర్‌లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను సోమవారం చౌడాపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవో సోమలింగంతో కలిసి నాయకులు ప్రారంభించారు. - కులకచర్ల, మార్చి 3



పరిగిలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి. - కులకచర్ల, మార్చి 3



మండల పరిధిలోని దాస్యనాయక్ తండాలో సోమవారం ఉపాధిహామీ పథకం నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు. - కులకచర్ల, మార్చి 3



పెద్దేముల్, మార్చి 3 : మండల పరిధిలోని గాజీపూర్‌లో పురాతన ఆలయ అభివృద్ధికి రూ.1.50లక్షల విలువైన మెటీరియల్ అందజేస్తానని తాండూరు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రొంపల్లి సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సంతోష్‌కుమార్‌ను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, లాల్‌రెడ్డి, సాయిలుగౌడ్, మహిపాల్ రెడ్డి, తడకల శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, అవుసుల రవి, వడ్ల వీరేందర్ చారి, నాగార్జున రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బిచన్న, సంగమేశ్వర్, రవి తదితరులు రొంపల్లి పాల్గొన్నారు.